నేటి దినపత్రిక
# సూర్య

శుక్రవారం
16 ఫిబ్రవరి
2024
పేజీలు 8

పల్నాడు
జిల్లా

## వ్యవస్థలోని విష వృక్షాలపై..

# యుద్ధం చేస్తూనే ఉందాం..



- మీరే ప్రభుత్వ శ్వేత సౌధాలు
- మిమ్మల్ని చూస్తే ప్రతిపక్ష నేతల  గుండెలు పగులుతున్నాయి
- పేదల సంక్షేమంపై దాడి చేస్తున్నారు
- గామ స్వరాజ్యానికి అర్థం చెప్పాం
- విశ్వసనీయకు మన మేనిఫెస్టో
- ఎవరిని కుట్రలు పన్నినా.. కలిసి వచ్చినా అధికారం మనదే
- మీసేవలకు..  నా వందనం
- ఫిరంగిపురం వాలంటీర్ల అభినందన సభలో ముఖ్యమంత్రి జగన్

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

సమాజ వ్యవస్థలో  విషవృక్షాలు ఉన్నంతకాలం మన యుద్ధం చేస్తూనే ఉందామని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మిగతా 3వ పేజీలో





## అనిల్ ఎంట్రీ అదిరింది..

# సభ సూపర్ సక్సెస్

**శ్రేణుల్లో జోష్ నింపిన ఎమ్మెల్యే కాసు**

- ప్రయోగం విఫలమైతే మరో ఛాన్సు బీసీలకు రాదు
- కోటీశ్వరుల నియోజకవర్గంలో సామాన్యుడుకి అవకాశం
- గొర్రెల కాపరిని పార్లమెంట్‌కు పంపిద్దాం
- 75 ఏళ్ళ చరిత్రను పల్నాడులో తిరగరాద్దాం
- ద్రోహులకు గుణపాఠం చెపుదాం : బొల్లా

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**

జీవితంలో మర్చిపోలేని ఆధిత్యం..కల్మషం లేని ప్రేమ.. ఆప్యాతతో నా మది నిండిపోయింది. పల్నాడు ఎలా ఉంటుందో అన్న భావనతో వచ్చా..మీ ఆదరాభిమానాలు చూస్తుంటే నామనస్సు ఉప్పొంగి పోతోంది. అనిల్ పల్నాడుకు వెళ్ళు..నీకు నేనున్నాను.. అని అన్న భరోసాతో మీ ముందుకు వచ్చా.. మీ అభిమానంతో నా మనస్సు పులకించింది. పల్నాటి పౌరుషాన్ని, ఆప్యాయతను మిగతా 3వ పేజీలో

## ఎన్నికలే లక్ష్యంగా..

# బెట్టింగు రాయుళ్ల సర్వేలు..!!

- జిల్లాలో వ్యాప్తంగా ఇదే తంతు
- ప్రభుత్వ ఏర్పాటు పైనే అధిక పందాలు
- అభ్యర్థుల గెలుపు లక్షల్లో బెట్టింగులు
- నర్సరావుపేట ఎంపి గెలుపుపై ఇరువర్గాలు బెట్టింగ్
- ఎప్పటి కప్పుడు సర్వేలు నిర్వహిస్తున్న బెట్టింగ్ రాయుళ్లు

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

బెట్టింగ్ రాయుళ్ళ జాడ్యం మొదలైంది. అధికార వైసిపి మళ్ళీ బెట్టింగ్ రాయుళ్ళ జాడ్యం మొదలైంది.అధికార వైసిపి మళ్ళీ అధికారం చేపడుతుందని కొందరు..ప్రతిపక్ష టిడిపి కూటమి గెలుస్తుందని మరి కొందరు పందాలు మొదలు పెట్టారు. ఇదేదో రూ,పది వేలు.. రూ.50 వేలు



అనుకుంటే మీరు పొరబాటు పడ్డట్లే. ఒక్కో పందెంకి రూ.లక్షల్లో పందు కాస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఒక పరిశీలకుల ఊహాగానాలకు సైతం అందని రీతిలో ఉత్కంఠ భరితంగా మారనున్న ఎన్నికలే లక్ష్యంగా పందాలు కాసుకుంటున్నారు. అధికార వైసిపి, టిడిపి కూటమి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మేము గెలెస్తామంటే.. మేము గెలుస్తామని ఇరు పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పందెం రాయుళ్ళు ముందుకు వచ్చారు దీంతో రాష్ట్రవ్యాప్తంగా పందె రాయుళ్ళు బెట్ కడుతున్నారు. అయితే ఎక్కువగా అధికార వైసిపి గెలుస్తుందన్న ధీమాతో అధికంగా ఆ పార్టీపై పందెం కాసినట్లు సమాచారం అందు తోంది. అధికారం చేపడు తుందని కొందరు.. ప్రతిపక్ష టిడిపి కూటమి గెలుస్తుందని మరి కొందరు పందాలు మొదలు పెట్టారు. ఒక్కో పందెంకి రూ.లక్షల్లో మిగతా 3వ పేజీలో

## కాకతీయ జనసేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పరీక్ష స్టేషనరీ అందజేత



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి కాకతీయ జనసేవా సమితి 23 వ వార్షికోత్సహవం సందర్భంగా సత్తెనపల్లి పట్టణము ,సత్తెనపల్లి, ముప్పాళ్ల మండలాలలో ప్రభుత్వ పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 1625 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష స్టేషనరీ అందజేశారు. గురువారం సత్తెనపల్లి పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ సుగాలి కాలనీ విద్యార్థులకు స్టేషనరీ అందజేయడం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎల్లినేడి రామస్వామి , ఉప కార్యదర్శి దరువూరి నాగేశ్వరావు, సభ్యులు గన్నమనేని శ్రీనివాసరావు , బొప్పూడి శీనయ్య , సింగమనేని శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

### -కంచేటి సాయిబాబు



పెదకూరపాడు మేజర్‌న్యూస్

వైకాపా ప్రభుత్వంలో జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని మొదటి నుండి ఒక్క సాక్షి పత్రిక తప్ప మిగిలిన అందరిని అగౌరవ పరచడమే వారు ప్రధాన ధ్యేయం అని నియోజకవర్గ టిడిపి నాయకులు కంచేటి సాయిబాబు అన్నారు, కృష్ణా నది పరివాహక ప్రాంతం నుండి ఇసుక యదేచ్ఛగా అక్రమ తవ్వకాలు జరుపుతున్న విషయాన్ని ఉన్నతఅధికారులకు సాక్షాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు, కోర్టు ఆదేశాల మేరకు మొక్కుబడిగా అధికారులను పంపించి అక్కడ ఏమి ఇసుక తవ్వకాలు జరగనట్టు రికార్డులు సృష్టించి మమ అనిపించుకుంటున్న అధికారులు, ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఎద్దేవా చేశారు, అమరావతిలోని ఈనాడు రిపోర్టర్ పరమేశ్వరావుపై దాడి తీవ్రమైన చర్యగా భావించారు, ఈ ప్రభుత్వంలో ప్రజలకు జర్నలిస్టులకు కూడా భద్రత లేదని అన్నారు, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిజం ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ జర్నలిజాన్ని గౌరవించాల్సిన బాధ్యత ఉందని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో ఉద్యమించేందుకైనా సిద్ధమని హెచ్చరించారు, ఇకనైనా అక్రమ ఇసుక త్రవ్వకాలపై దాడులు చేసి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలన్నారు.

## రహదారి అడ్డుగోడ తొలిగించాలని సమావేశం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణ పరిధిలోని చిన పసుమర్రు గ్రామ సర్వే నంబర్16/1ఏ రహదారి ఆక్రమణ బాధితుల సంగం అఖిల పక్ష సమావేశం గురువారం స్థానిక జంపని భాస్కరరావు సినీ కళ్యాణమండపం లో జరిగింది. ఈ సమావేశంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. రహదారి కి అడ్డుగా ఉన్న ప్రహరీ గోడ ను ఎమ్మెల్యే విడుదల రజని మామ విడుదల లక్ష్మీనారాయణ అక్రమంగా కట్టారని, స్వచ్ఛందంగా వెంటనే గోడలు తొలగించాలని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పి.పూర్ణచంద్ర రావు, సిపిఐ నాయకులు పేలురి రామారావు, సిపిఎం కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, జనసేన నియోజకవర్గ ఇంచార్జీ తోట రాజారమేష్, వైసిపి నాయకులు జలాది సుబ్బారావు బిజెపి ఇంచార్జీ తడిపర్తి జయరామి రెడ్డి, విసికే పార్టీ ఇంచార్జీ వంజ ముత్తయ్య, ఇండియన్ లేబార్ పార్టీ నాయకులు ముకిరి కోటి, టిడిపి నాయకులు దామర్ల మనోహర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాకుమాను రమేష్, మజ్లీస్ పార్టీ నాయకులు షైక్ చంద్ భాష, పసుమర్రు గ్రామ మాజీ సర్పంచ్ కోట కిషోర్, జనక్రాంతి పార్టీ ఇంచార్జ్ షేక్ గౌస్ తదితరులున్నారు.

## అనారోగ్యంతో ఉన్న సుబ్బారావు పరామర్శించిన మర్రి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు గోపిదేసి సుబ్బారావు (లైట్లు సుబ్బారావు) గత కొంత కాలంగా కొద్దిపాటి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని బుధవారం కృష్ణ మహల్ ప్రక్కన రెడ్ల బజార్ లోని వారి నివాసానికి వెళ్ళి జరుగుతున్న ట్రీట్మెంట్ వివరాలు అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారివెంట గేరాలింకన్,బైరా వెంకటకోటి , ఈశ్వర్ రెడ్డి , చుక్కా దేవిడ్ , లింగాల విజయ్ లి తదితరులున్నారు.

# వీధుల్లో తిరుగుతున్న ఆవుల మందను నివారించండి

### అధికారులకు పట్టణ ప్రజల వినతి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణంలో గురువారం ఉదయం 7.30 గంటలకు ఒక వైపు ప్రధాన రహదారిపై విపరీతంగా మంచు కురుస్తోంది. మరో వైపు వీధుల్లో తిరుగుతున్న ఆవుల మంద ప్రధాన రహదారిపై తిష్టవేసి ఉన్నాయి. ఎన్నిసార్లు అటు మున్సిపల్ అధికారులకు, సత్తెనపల్లి పట్టణ పోలీస్ వారికి వీధుల్లో తిరుగుతూ ఉన్న ఆవుల మంద వల్ల ప్రజలకు, వాహన దారులకు పెను ప్రమాదం పొంచి ఉందని, కొన్ని సందర్భాల్లో వీటి వలన కొందరు వాహన దారులకు, ప్రజలకు తీవ్ర గాయాలు అయిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలియ జేసినా...వారిలో స్పందన కరువైందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. మీకు సమస్య చిన్నదే అనుకున్నారో... ఇది మీ యొక్క నిర్లక్ష్యానికి నిలువుటద్దం గా నిలుస్తుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దివ్య శ్రీనివాసరావు తీవ్రంగా దుయ్య బట్టారు. మీడియా, సోషల్ మీడియాలో ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకువచ్చి నా...ఎలాంటి స్పందన లేదని పేర్కొంటున్నారు. అయినప్పటికీ మొద్దు నిద్ర పోతున్న అధికారాలను మేలుకొల్పాల్సిన సామాజిక, రాజకీయ బాధ్యత మాపై ఉందని దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. ఆవుల, చెవులకు ట్యాగ్ వేసి ఉన్నాయని, అంటే ఖచ్చితంగా వాటికి యజమాని ఉన్నట్లే కదా..!? మరి వాటి యొక్క యజమానులకు చట్టప్రకారం నోటీసులు పంపవచ్చు కదా...! ఎవరివి కాకపోతే వాటిని ప్రభుత్వం నిర్వహించే ఏదైనా గోశాలకు పంపి ప్రజల ప్రాణాలు కాపాడటంతో పాటు, వాటిని కూడా రక్షించిన వారు అవుతారు. కొన్ని ఆవుల వ్యర్థాలలో ఉండే లగేజీ కవర్లు తినటం వల్ల, అవి అనారోగ్యం పాలవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వెంటనే ఈ సమస్యను సంబధిత అధికారులు పరిష్కరించక పోతే గౌరవ న్యాయస్థానంలో పి.ఎల్.సి దాఖలు చేయటం తథ్యమని శ్రీనివాస రావు స్పష్టం చేశారు. వెంటనే సంబధిత అధికా రులు పైన తెలిపిన సమస్యను పరిష్కరించి, ప్రజ ల, వాహనదారుల ప్రాణాలు కాపాడాలని ప్రజల పక్షాన తను డిమాండ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# రాష్ట్ర రాజధానిపై అవగాహన లేని రాష్ట్ర మంత్రులు... నాయకులు

### టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కంబాల

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సాక్షాత్తు శాసనసభలో నాటి ప్రతిపక్ష నేతగా జగన్ రెడ్డి గారు మాట్లాడుతూ అమరావతి రాజధానిగా ఒప్పుకుంటున్నామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి, మడమతిప్పి, మూడు రాజధానులు అంటూ ఈ ఐదు సంవత్సరాలు కాలక్షేపం చేశారని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కంబాల వెంకటేశ్వర రావు విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మళ్లీ ఎన్నికల ముందు ఒక్కో నాయకుడు ఒక్కోరకంగా మాట్లాడు తున్నారు. ఒక మంత్రి గారేమో అమ రావతే రాజధాని అంటారు...కానీ మేము మూడు రాజధానులకు కట్టుబ డి ఉన్నామంటారు (అంబటి)... ఒక నాయ కుడేమో ఉమ్మడి రాజధానిగా హైదరాబా దును ఇంకో రెండు సంవ త్సరాలు పొడిగించాలం టారు. (వైవి



యస్సార్).. ఇంకో మంత్రిగారేమో 10 సంవత్సరాల తర్వాత హైదరాబాదు రాజధానిగా ఎట్లా ఒప్పుకుంటాం అంటారు(బొత్స)...వీళ్ళకి మతి భ్రమించిందేమో అని ప్రజలనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్న తరుణంలో వైసీపీ నాయకులకు మతి భ్రమించి మాట్లాడుతున్నా రన్నారు. ముఖ్యమంత్రి ఎన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా... బటన్ నొక్కుడు ముఖ్యమంత్రిని ప్రజలు అదే బటన్ నొక్కి ఇంటికి పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఇప్పటికైన వైసీపీ నాయకులు ఉత్తరకుమార ప్రగల్భాలు మాట్లాడటం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## కుడారి నెహ్రూ పార్థవదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట మేజర్ న్యూస్

వైసిపి పార్టీ పట్టణ సీనియర్ నాయకులు కుడారి నెహ్రూ బుధవారం రాత్రి స్వర్గస్తులైనారు.ఈ విషయం తెలుసుకొని రజకకాలనీ లోని వారి స్వగృహం వద్ద ఉన్న పార్థీవ దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గేరాలింకన్ , బైరా వెంకటకోటి ,హిదాయితుల్లా ,చుక్కాదేవిడ్ ,ఈశ్వరరెడ్డి , శ్రీకాంత్ ,కృపారావు ,లితదితరులున్నారు.

## సీఎం సభకు బయలుదేరిన వాలంటీర్లు కనపర్రు సర్పంచ్ పెరుమళ్ళ వెంకటేశ్వర్లు



నాదెండ్ల మేజర్ న్యూస్

నాదెండ్ల మండలం కనపర్రు పంచాయతీలోని ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా.. పనిచేస్తున్న వాలంటీర్లను వరుసగా నాలుగో ఏడాది కూడా సత్కారము చేస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి కి. కనపర్రు పంచాయతీ సర్పంచ్ పెరుమాళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జగనన్నకి కృతజ్ఞతలు తెలుపుతూ గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురంలో జరుగుతున్న ఈ కార్యక్రమనికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెరుమాళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బయలుదేరిన బస్సు యాత్ర..

# భోజనం విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

రాష్ట్ర ఏపీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు సత్తెనపల్లి ఏపీ జెఎసి ఆధ్వర్యంలో గురువారం సత్తనపల్లి మున్సిపల్ ఆఫీస్ నందు భోజనం విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. సత్తెనపల్లి ఏపీ జెఎసి చైర్మన్ పెండం మణిరావు మాట్లాడుతూ... 30% ఐఆర్ ఇవ్వాలని, జీపీఫ్ ,ఏపీజీలు వెంటనే అకౌంట్లో క్రెడిట్ చేయాలని, అలాగనే సిపిఎస్ రద్దు చేయాలని, గురుకుల పా






ఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు 62 సంవత్సరాలు వయోపరిమితిని పెంచాలని, సరెండర్ లీవ్స్ క్రెడిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సందేపొగు అంబేద్కర్, జాయింట్ సెక్రటరీ సందెపోగు శ్రీనివాసరావు, డిసీ మెంబెర్స్ చిలకా ప్రదీప్, వెస్లీ, ఇబ్రహీం, కాసిం, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనిల్ ఎంట్రీ అదిరింది.. సభ సూపర్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

మరో సారి నిరూపించారు. మీ పౌరుషాన్ని అణువు అంత కూడా తగ్గించను..ఆంకా ఢిల&ఈల పురవీధుల్లో పల్నాటి పౌరుషాన్ని చాటుతాను అని వైసిపి శ్రేణులు, ప్రజలను ఆకట్టు కునే విధంగా ప్రసంగం సాగించి. ఈ గౌరైల కాపరి పార్లమెంటుకు వెళ్లడమేమిటి అన్నవోర్లు మూత పడాలి అంటూ బీసీ అని చెప్పకనే చెప్పారు. అంతకు ముందుకు నెల్లూరు నుంచి చిలకలూరి పేటకు చేరుకోగానే అక్కడి సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామ గ్రామాన పులతో స్వాగతం పలికిన నేపధ్యంలో అనేక గ్రామలలో ఎంపి అభ్యర్థి బీసీ నాయకుడు అని తెలిసే విధంగా రాజేష్‌నాయుడు ఆప్రాంతాల గుండా పర్యటించే విధంగా రూట్ రూకల్పన చేశారు. అనంతరం నర్సరావుపేటకు చేరుకున్న అనిల్‌కుమార్ యాదవ్‌కు నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు,మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్ కారుమూరి నాగేశ్వరరావు,వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మంత్రి అంబటి రాంబాబు, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావు, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ,గజ్జల నాగభూషనం రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో అందరు ఎమ్మెల్యేలు ప్రసంగించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపిగా ప్రాతినిధ్యం వహించి పార్టీకి నమ్మక ద్రోహం చేసిన వారిని ఓడించాలని విను కొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యానించారు. 75 ఏళ్ళ నర్సరావుపేట పార్లమెంటు చరిత్రలో అందరు ధనవంతులే ప్రాతినిధ్యం వహించారని ఈ సారి ఒక సామాన్యుడు అందులో బీసీ వర్గానికి చెందిన అనిల్‌ను పార్లమెంట్‌కు పంపి చరిత్రను తిరగరాద్దాం అని పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచారు.అందరి సహకారంతో ఎంపి గెలిచి ఢిల్లీలో పల్నాడు వాణిని వినిపిస్తానని పల్నాటి పౌరుషాన్ని నలుదిశలా వ్యాప్తిచేస్తానని చెప్పడంతో పల్నాడు ప్రజల్లో ఉత్సాహంతో జేజేలు పలికారు. మొత్తం మీద సభ సూపర్ సక్సెస్ అయింది.

## ఎన్నికలే లక్ష్యంగా.. బెట్టింగు రాయుళ్ల సర్వేలు..!!

(మొదటి పేజీ తరువాయి)

కాస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పరిశీలకుల ఊహాగానాలకు సైతం అందని రీతిలో ఉత్కంఠ భరితంగా మారనున్న ఎన్నికలే లక్ష్యంగా పందాలు కాసుకుంటున్నారు.అధికార వైసిపి, టిడిపి కూటమి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మేము గెలెస్తామంటే.. మేము గెలుస్తామని.. ఇరు పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్న నేపధ్యంలో పందెం రాయుళ్ళు ముందుకు వచ్చారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పందె రాయుళ్ళు బెట్ కడుతున్నారు. అయితే ఎక్కువగా అధికార వైసిపి గెలుస్తుందన్న ధీమాతో అధికంగా ఆ పార్టీపై పందెం కాసినట్లు సమాచారం అందుతోంది. ఇదిలావుండగా కాంగ్రెస్ జవసత్వాలు నింపుకుని షర్మిల ఆధ్వర్యం లో ఒకటి నుంచి 5 సీట్లు గెలుస్తుందన్న భావనను కొందరు వ్యక్తం చేస్తుండగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలిచే అవకాశం లేదని పందెం కాస్తున్నారు.

**ప్రభుత్వం ఏర్పాటుపై భారీగా పందాలు:**

ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని కొందరు.. టీడీపీ కూటమి అధికారంలోకొా వస్తుందని మరి కొందరు పందాలు కాసుకుంటు న్నట్లు సమాచారం అందుతోంది.పార్టీ మీద ఉన్న అభిమానం.. సర్వేల ఆధారంగా వైసిపి అధికారంలోకి వస్తుందని వంద పందెం కాస్తే.. రాదని మరి కొందరు పందెం కాస్తున్నారు. ఇలా జిల్లా వ్యాప్తంగా కోట్లల్లో పందె కాస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈనేపధ్యంలో కొందరు సర్వేల ఆధారంగా అధికార పార్టీ 110 నుంచి 120 సీట్లు తెచ్చుకుని అధికారం మళ్ళీ చేపదు తుందని కొందరి నమ్మకంగా ఉండగా, వైసిపికి కనీసం 50 సీట్లు కూడా రావని కొందరు పందెం కాస్తున్నట్లు తెలుస్తోంది. ఈసారీ ఏ విధంగానైనా టిడిపి కూటమి 130 సీట్లు సాధిస్తుందని టిడిపికి అనుకూలంగా ఉన్న పందెం రాయుళ్ళు చెపుతున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు 57 రోజులు లేనిపక్షంలో ఈ పందాలు కాస్తున్నారు.

**అసెంబ్లీ నియోజకవర్గం వారీగా పందాలు:**

ఒక వైపు ప్రభుత్వ ఏర్పాటు విషయంలో పందాలు కాస్తున్న పందెం రాయుళు ౹ అసెంబ్లీ నియోజకవర్గాలపై బెట్టు పెడుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తెనాలి నియోజకవర్గంలో జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగిన నాదెండ్ల మనోహర్. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థి విడదల రజని, మంగళగిరి నుంచి పోటీ చేస్తున్న నారా లోకేష్, గురజాల నుంచి పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, చిలకలూరిపేట నుంచి పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థి మల్లె రాజేష్ నాయుడు, వినుకొండ నుంచి పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థి బొల్లా బ్రహ్మ నాయుడుపై గెలుపుపై పందేలు కాస్తున్నట్లు సమాచారం అందుతోంది.

**నర్సరావుపేట ఎంపి స్థానంపై భారీగా పందాలు:**

ప్రభుత్వ ఏర్పాటు,అసెంబ్లీ వారీగా పందాలు కాసుకుంటున్న నేపధ్యంలో నర్సరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంపై పందాలు జరుగుతున్నట్లు తెలు స్తోంది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న నర్సరావుపేట ఎంపి స్థానంలో ఎవరు ఎన్ని నియోజకవర్గాలు గెలవనున్నారన్న విషయంపై బెట్టు కాస్తున్న పందెం రాయుళ్ళు ఎంపి అభ్యర్థులపై బెట్టింగ్‌లు కాస్తున్నట్లు సమాచారం అందుతోంది. నర్సరావుపేట నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఏ పార్టీ బీసీ లు ప్రాతినిధ్యం వహించలేదు. ఈ నేపధ్యంలో నెల్లూరి నుంచి వచ్చిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ను వైసిపి రంగంలోకి దించడంతో పల్నాడులో రాజకీయ సమీకరణలు మారిపోయాయి. దీంతో టిడిపి నుంచి రంగంలోకి వస్తున్నారని భావిస్తున్న సిటింగ్ ఎంపి కృష్ణదేవరాలు మధ్య పోటీ రణరంగాన్ని తలపించే విధంగా ఉంది. అనిల్ తొలి సారి పల్నాడులో అడుగు పెట్టిన విధానం అనిల్ ఎంట్రి అదిరింది అన్న చందంగా ఎమ్మెల్యేలు కేక పుట్టించారు.

# వ్యవస్థలోని విషవృక్షాలపై..
# యుద్ధం చేస్తూనే ఉందాం..

(మొదటి పేజీ తరువాయి)

వాలంటీర్లకు పిలుపునిచ్చారు. గురువారం ఫిరంగిపురంలో వాలంటీర్ అభినందన సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో 2.60 లక్షల వలంటీర్లు నా సైన్యం..వలంటీర్లు సేవా సైనికులు. పేదల భవిష్యత్తు మార్చేందుకు యుద్ధానికి సిద్ధమా అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో జన్మభూమి కమిటీలు గంజాయి మొక్క లైతే సచివాలయాలు తులసి మొక్కలు అన్నారు. లంచాలు, వివక్ష లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, సేవలను ప్రజల గడపకు పక్కాగా అందిస్తున్న వలటీర్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లకు సెల్యూట్ చేశారు. ప్రజలకు సేవ చేస్తున్న యువ సైన్యమే మన వలంటీర్ల వ్యవస్థ అన్నారు.మన ప్రభుత్వంలో నిర్మించిన ఈ వ్యవస్థ ద్వారా వివక్షలకు తావు లేకుండా ప్రతీ పేదవాడికి పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు అందడంలో వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలుస్తున్నారన్నారు. మీరు వలంటీర్లు కాదు సేవా హృదయులు. రాబోయే రోజుల్లో వలంటీర్లు భావి లీడర్లు అవుతారన్నారు. ఈ సేవా సైనికులు గత 55 నెలలుగా పేదలకు సేవ చేశారు. మన పథకాలకు వలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్లు. ఇప్పుడు పేదల భవిష్యత్తు మార్చేందుకు యుద్ధానికి సిద్ధమా'.. అని సీఎం జగన్ అన్నారు. ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న సేవా వజ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 7 రోజుల పాటు జరిగే ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా, ఫిరంగిపురంలో లాంఛనంగా ప్రారంభించడం సంతోషకరమన్నారు. 875 మంది వాలంటీర్లకు సేవావజ్రా అవార్డులు. 4,150 మంది సేవారత్న అవార్డులతో గౌరవం. 2,50,439 మందికి సేవామిత్ర అవార్డులతో సన్మానం. 2,55,464 మంది వాలంటీర్లకు అభివందనలతో నగదు బహుమతి. లంచాలు, వివక్ష వ్యవస్థను వాలంటీర్ల బద్దలు కొట్టారు. మీ నిజాయితీని గుర్తిస్తూ నాలుగేళ్లుగా బహుమతులు ఇస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు.

**2.60 లక్షల వలంటీర్లు నా సైన్యం – సీఎం జగన్**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.60 లక్షల మంది వలంటీర్లు పేదలకు మంచి చేయడంలో ముందుండి నా సైన్యంగా నిలుస్తున్నారని సీఎం జగన్ కొనియాడారు. చంద్రబాబు మేనిఫెస్టో హైదరాబాద్ లో పుడితే మన మేనిఫెస్టో ప్రజల కష్టాలను చూస్తూ సాగిన పాదయాత్రలో రూపుదిద్దుకుందన్నారు. రైతులు మొదలు అవ్వాతాతల, అక్కాచెల్లెమ్మలకు వలంటీర్ల వ్యవస్థ తోడుగా నిలుస్తోందన్నారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా.. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేదని ఆ పెన్షన్లకు కూడా జన్మభూమి కమిటీ అనుమతి తీసుకోవాల్సి వచ్చేదంటూ సీఎం జగన్ విమర్శించారు. గడప గడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ దేశంలోనే ఎక్కడా లేదన్నారు. ప్రజల కష్టాలను చూసి పుట్టిందే మన పార్టీ మేనిఫెస్టో అని ఆ మేనిఫెస్టోను 99 శాతం అమలు చేస్తున్నా, ప్రజలకు మంచి చేస్తున్నా ప్రతి పక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని సీఎం జగన్ మండిపడ్డారు.

**జన్మభూమి కమిటీలు గంజాయి మొక్కలు.. సచివాలయాలు తులసి మొక్కలు – సీఎం జగన్**

గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని విమర్శించారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలకు ప్రస్తుత సచివాలయ వ్యవస్థ మధ్య కొండంత తేడా ఉందన్నారు. జన్మభూమి కమిటీలు గంజాయి మొక్కలైతే.. సచివాలయాలు మొక్కలు అన్నారు. గతంలో జన్మభూమి కమిటీల అరాచకాల వల్ల జనం నష్టపో?యారని మనందరి ప్రభుత్వంలో పేదలకు సేవ చేయడానికి, మంచి చేయడానికే వ్యవస్థలు పుట్టాయన్నారు. మన వ్యవస్థల ద్వారా ప్రతీ గ్రామంలో స్కూళ్లు, ఆస్పత్రులు మారాయని, పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టి ఆరోగ్య భద్రతను కల్పించామని సీఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వంలో ప్రతీ పథకానికి లంచం ఇవ్వాల్సివచ్చేదని, ఇప్పుడు ప్రజలకు తమకు రావాల్సిన సంక్షేమం, సేవలను హక్కుగా, గౌరవంగా పొందుతున్నారన్నారు. గతంలో ప్రతీ పనికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంటే మన ప్రభుత్వం ప్రతి సేవను ప్రజల గడప వద్దకే తీసుకెళుతున్నామని, ఈ ఘనత మన వలంటీర్లకు దక్కుతుందన్నారు.

**చంద్రబాబు హామీల ఖర్చు 1.26 లక్షల కోట్లు – సీఎం జగన్**

పొత్తులు, కుట్రలతో రాజకీయాలు చేసే చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికే సాధ్యంకాని%ఱ% హామీలు ఇస్తున్నారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు వేరే రాష్ట్రాల్లోని హామీలను కిచిడీ చేసి మేనిఫెస్టో అంటున్నారన్నారు. చంద్రబాబు హామీలకు రూ. లక్షా 26 వేల 140 కోట్లు అవుతుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర ఎలాగో లేదు. ఇవి కూడా ఎలాగో ఇచ్చేది లేదు కాబట్టి చంద్రబాబు ఏదేదో చెప్తారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు పాలన విషవృక్షం, మన పాలన కల్పవృక్షం. నా పాలనకు మీరంతా బ్రాండ్ అంబాసిడర్లు వాలంటీర్ల సేవలకు గర్విస్తూ సెల్యూట్ చేస్తున్నా. ఇవాళ్టి నుంచి వారంపాటు వాలంటీర్లకు వందనం కార్యక్రమం. పేదవాళ్లకు మంచి చేయాలన్న తపన చంద్రబాబుకు లేదని సీఎం జగన్ విమర్శించారు. 'నా 8 పథకాలకు రూ.52,700 కోట్లు కావాలి. నేను ఇస్తున్న ఈ స్కీమ్‌లను టచ్‌చేసే ధైర్యం ఎవ్వరికీ లేదు. నేను చాలా కష్టపడితే ఏడాదికి 70 వేల కోట్లు ఇస్తున్నా. మరి చంద్రబాబు ఏటా లక్షా 26వేల కోట్లు ఇవ్వగలరా. ఎన్నికలయ్యాక చంద్రబాబు మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేస్తారు. ఈ నిజాలన్నీ వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి చెప్పాలి. ప్రజలు మోసపోకుండా వాలంటీర్లే అవగాహన కల్పించాలి. మేనిఫెస్టోను ఏనాడూ అమలు చేయని చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాల రద్దుకు బటన్ నొక్కినట్లే అనే విషయం ప్రజలకు చెప్పాలి' అని సీఎం జగన్ సూచించారు.

**మన స్టార్ క్యాంపెయినర్లు అవ్వా, తాతలు, రైతులే: సీఎం జగన్**

మన యువ సైన్యం రాబోయే రెండు నెలలు యుద్ధానికి సిద్ధం కావాలని సీఎం జగన్ సూచించారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, మన ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలని కోరారు. మన చొక్కా చేతులు మడత పెట్టాల్సిన సమయం వచ్చేసిందని మన పాలనలో లంచాలు, వివక్ష లేకుండా పథకాలు అందుతున్న విషయాన్ని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. చంద్రబాబు వస్తే.. చంద్రముఖీలు వస్తాయని ప్రతీ ఇంటికీ వెళ్లి చెప్పాలని 58 నెలల పాలనలో వ్యవస్థలో మార్పు వచ్చిందంటే దానికి వలంటీర్లే కారణమని సీఎం జగన్ అన్నారు. వలంటీర్ల వ్యవస్థ అంటే చంద్రబాబుకు కడుపుమంటని విమర్శించారు. ఒక్క జగన్ ఒకవైపు.. దుష్టచతుష్టయం మరో వైపు ఉందని పేర్కొన్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. ప్రసంగం అనంతరం ప్రతి శాసనసభా నియోజకవర్గంలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మొదటి ఐదుగురు వలంటీర్ల చొప్పున రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 875 మంది వలంటీర్లకు సేవావజ్ర అవార్డుతోపాటు సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్, రూ.45,000 చొప్పున నగదు బహుమతిని వలంటీర్లకు సీఎం జగన్ పురస్కారాలు అందించారు.

**వరుసగా 4వ ఏడాది వలంటీర్లకు అభినందన**

పేదలకు మంచి చేసే యజ్ఞంలో వాలంటీర్ల సేవలు చిరకాలం కొనసాగేలా వారిని మరింతగా ప్రోత్సహిస్తూ, ఇప్పటివరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచి అందిస్తున్న సీఎం జగన్ ప్రభుత్వం.

| కేటగిరీ | ఇప్పటివరకు మనం అందించింది (రూ.లలో) | పెంచి ఇస్తున్నది (రూ.లలో) |
|---|---|---|
| సేవా వజ్ర | 30,000 | 45,000 |
| సేవా రత్న | 20,000 | 30,000 |
| సేవా మిత్ర | 10,000 | 15,000 |

రాష్ట్రవ్యాప్తంగా 2,55,464 మందికి మొత్తంగా రూ.392.05 కోట్ల నగదు పురస్కారాలు.

దీంతో పాటు, వైఎస్సార్ పెన్షన్ కానుక, ఆసరా తదితర పథకాల లబ్ధిదారుల మనోభావాలను అత్యుత్తమంగా సేకరించి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఎంపిక చేయబడిన 997 మంది వాలంటీర్లకు ప్రత్యేకంగా నగదు బహుమతులు.. ఒక్కో వాలంటీర్ కు మండల, పట్టణ, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో రూ. 15 వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ.20 వేలు, జిల్లా స్థాయిలో రూ. 25 వేల చొప్పున మొత్తం రూ. 1.61 కోట్ల నగదు బహుమతుల ప్రదానం..

**వలంటీర్ల సేవల ఆధారంగా 3 కేటగిరీల్లో పురస్కారాలు**

కనీసం సంవత్సర కాలంగా నిరంతరాయంగా సేవలందిస్తున్న వాలంటీర్లకు, వారు అందించిన సేవల ఆధారంగా 3 కేటగిరీల్లో పురస్కారాలు. అవినీతికి తావులేకపోవడం, సచ్ఛీలత, ఇంటింటి సర్వే, హాజరు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నామని తెలియజేయడం, యాప్ వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం, రేషన్ డోర్ డెలివరీ, పెన్షన్ / రైస్ / ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయించడం, ప్రజలకు అన్ని రకాలుగా సహాయం అందించడం తదితర అంశాల్లో పనితీరు ప్రామాణికంగా అవార్డులకు ఎంపిక.

**'సేవా వజ్ర'**

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్‌తో పాటు రూ. 45,000 నగదు బహుమతి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మొదటి ఐదుగురు వాలంటీర్లకు 175 నియోజక వర్గాలలో 875 మంది వాలంటీర్లకు సేవా వజ్ర పురస్కారాల ప్రధానం

**'సేవా రత్న'**

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో పాటు రూ. 30,000 నగదు బహుమతి. ప్రతి మండలం/ మున్సిపాలిటీ పరిధిలో 5 మంది చొప్పున, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో 10 మంది చొప్పున టాప్ 1 ర్యాంకు సాధించిన వాలంటీర్లకు.. మొత్తంగా 4,150 మందికి "సేవా రత్న" పురస్కారాల ప్రదానం.

**'సేవా మిత్ర'**

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్ తో పాటు రూ.15,000 నగదు బహుమతి. రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది పాటు ఎటువంటి ఫిర్యాదులు, వివాదాలు లేకుండా పని చేసిన 2,50,439 మంది వాలంటీర్లకు.. "సేవామిత్ర" పురస్కారాల ప్రదానం.

# ఘనంగా పీఆర్కే జన్మదిన వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మాచర్ల పట్టణంలో పార్టీ నాయకులు కార్యకర్తలు నడుమ ఘనంగా జరిగాయి. ముందుగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పట్టణంలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పి.అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. మాచర్ల పట్టణం అంబేద్కర్ సెంటర్లో వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్, సోదరుడు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కత్తిరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని, అనిల్ కుమార్ యాదవ్ ను, వెంకటరామిరెడ్డిని నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించి గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి





జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమాలకు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. తమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**రెంటచింతలలో ......**

మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక వైయస్సార్ విగ్రహం దగ్గర మండల పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మది న వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల పెన్నిధి అన్నా అని పిలిస్తే నేనున్నా అని ధైర్యం చెప్పే ఎమ్మెల్యే మా నియోజకవర్గంలో ఉంటా మాకు చాలా ఆనందంగా ఉంది అన్నారు, అనంతరం పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, మాజీ మండల కన్వీనర్ పూజల రామయ్య, మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, కొమ్మారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మద్దిరాల కృష్ణారెడ్డి, జిల్లా జేఏసీ కన్వీనర్ ఉమామహేశ్వర్ రెడ్డి, పమ్మి సీత రెడ్డి, పేర్ల ముత్తయ్య, దేవిరెడ్డి నారపరెడ్డి, పులి ఓబుల్ రెడ్డి, పులి గంగిరెడ్డి, యూత్ కిషోర్, గానుగ పంట బ్రహ్మారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**గురజాలలో .....**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంస్థ డైరెక్టర్ కెపిఎస్ ప్రగతి కోటేశ్వరరావు, వైసీపీ పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో జరిగిన ఈ వేడుకలలో కేక్ కట్ చేసిశు భాకాంక్షలు తెలియజేశారు. కర్రా కోటేశ్వరరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పి ఆర్ కె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది చల్లా రామిరెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు జ్ఞాన సుందరి, సం యుక్త కార్యదర్శి లీగల్ సెల్ అధ్యక్షులు కత్తి చలమరాజు, సీనియర్ న్యాయ వాదులు కే. కుమారస్వామి, చాగంటి సురేష్, డి.కిరణ్ దాస్, చల్లా తిరుమ లేశ్వర్ రావ్, పేరుపొగు సురేష్, కే.మణిదీప్, కే. వెంకటేశ్వర్లు, శాంతారావు, కోట చందు,చాగంటి సురేష్, కిన్నెర మోహన్ గాంధీ పాల్గొన్నారు.





## గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**- మేకపోతుల శ్రీనివాసరెడ్డి**



మాచర్ల, మేజర్‌న్యూస్

కార్మికులు రైతాంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న చేపట్టనున్న గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు,కార్మికుల సంక్షేమమే లక్ష్యమంటూ ప్రగల్భాలు పలికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో ఆ దిశలో కనబడటం లేదన్నారు. ఎన్నికల సమయంలో కార్మికులను రైతాంగాన్ని ఆదుకునేవి మా ప్రభుత్వాలే నంటూ ప్రకటనలు చేస్తూ అధికారం చేపట్టాక కుట్రపూరిత రాజకీయాలు చేయడం ప్రధాని మోడీకి అలవాటుగా మారిందన్నారు. ప్రజా సంక్షేమానికి ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, పోస్టల్, విమానం, బ్యాంకింగ్ వంటి వి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ కుట్ర పూరిత రాజకీయాలు చేస్తు న్నాడన్నారు. ఽంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గపు పాలనను ఎండగట్టేందుకు ఈ నెల 16న తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ లో ప్రజలు కార్మికులు రైతా ంగం ప్రజాసంఘాలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు పాల్గొన్నారు.

## పిన్నెల్లి సోదరులు రాక్షసుల్లగా తయారయ్యారు

**- మాజీ ఎమ్మెల్యే యరపతినేని**



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం పాటిమీద జంగమేశ్వరపురం గ్రామంలో వైసీపీకి చెందిన దుండగులు తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు కార్యకర్తలపై దాడి చేయటం అమానుషం, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పిన్నెల్లి సోదరులు రాక్షసుల్లాగా తయారైపోయారు. వీరికి ఘోరి కట్టడానికి మాచర్ల నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి చెందిన బీసీ నాయకులను 7 గురిని చంపారు. గతంలో అదే గ్రామంలో కంచర్ల జల్లయ్య యాదవ్ ని చంపారు. ఐదుగురి కాళ్లు నరికారు, ఇళ్లు తగులబెట్టారు, పొలాలు వేసుకోకుండా బయట నివసిస్తున్నారు, మళ్లీ ఇప్పుడు నలుగురిని కాళ్లు నరికారు,వారిలో కొంతమంది చావు బతుకుల్లో ఉన్నారు, ఇది ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలి, వచ్చే ఎన్నికల్లో పిన్నెల్లి సోదరులను భూస్థాపితం చెయ్యాలని యరపతినేని అన్నారు.

## నేడు సమ్మెను జయప్రదం చేయండి

వినుకొండ, మేజర్‌న్యూస్

నేడు జరిగే గ్రామీణ బంధ్ పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని గురువారం వినుకొండ లోని కేంద్ర కార్యాలయాలైన ఎల్ఐసి ఆఫీస్, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, పోస్ట్ ఆఫీస్, రైల్వే స్టేషన్, వినుకొండ పట్నంలోని ప్రధాన వీధుల్లో విస్తృతంగా మైక్ ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయడం జరిగింది. సిపిఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ: “కేంద్రం బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మోసగిస్తుంది. వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్తు, అటవీ సంపదలను, రవాణా, బ్యాంకులు, ఎల్ఐసి తదితర సంస్థలన్నీటిని ఆదాని ,అంబానీ తదితర కార్పొరేటు కంపెనీలకు అప్పచెప్పు చూస్తుంది. కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటం కంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లు తెచ్చింది. రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయం నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలు పరుస్తుంది. విద్యుత్తు చట్ట సవరణ బిల్లు పార్లమెం టు ముందు పెట్టింది. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యవసర వస్తువులు అన్నిటి పైన జీఎస్టీ పేరుతో పన్నులు పెంచింది. గత పదిహేను ఏళ్లలో బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల ఆదాని అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు, కవులు రైతులు, వ్యవసాయ కార్మికులు, 1,50,000 మంది బలవర్ణ మరణం పాలయ్యారు. కార్మికులకు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ?26000 ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు చెప్పినా కూడా ,కేంద్ర ప్రభుత్వం కార్మికుల కు కనీస వేతనం ఇవ్వటంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందింది. వీటన్నిటి సమస్య పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా లిగ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెలి జయప్రదం చేయాలని బూదాల శ్రీనివా సరావు రైతాంగానికి కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది . కార్యక్రమంలో పల్నా డు జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఉలవలపూడి రాము, పల్నాడు జిల్లా సిఐటియు అధ్యక్షులు లిహనుమంత్ రెడ్డిలి, గండూరి ఫిరోజ్, బొంకూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకు లు పిన్నబో యిన వెంకటేశ్వర్లు, వామపక్ష నాయ కులు, కొప్పె రపు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



## విలేకరిపై దాడి చేసిన దండగలను కఠినంగా శిక్షించాలి

వినుకొండ, మేజర్‌న్యూస్

అమరావతి ఈనాడు విలేఖరి పరమేశ్వరరావు పై వైసీపీ ఇసుక మాఫియా దుండగులు చేసిన దాడిని ఖండిస్తూ గురువారం వినుకొండ నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఏపీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు , ఏపీయూడ బ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి మండలం లోని ఇసుక క్వారీ వద్ద, వద్ద వైసిపి ఇసుక మాఫియా దుండ గులు అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టడంతో సమాచారం తెలుసుకున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులతో కలిసి గత రెండు రోజుల క్రితం ఇసుక రిచ్ ను సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. ఇసుక క్వారీ అక్రమం గా నిర్వహిస్తున్నారని వెంటనే పనులు ఆపివే యాలని హెచ్చరిస్తూ చర్యలు నిమిత్తం సంబంధిత



అధికారులను ఆదేశించడం జరిగింది. కానీ మరుసటి రోజు వైసీపీ ఇసుక మాఫియా దుండ గులు కలెక్టర్ ఆదేశాలను ఉల్లం ఘిస్తూ అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తుండగా అమరావతి ఈనాడు విలేఖరి పరమేశ్వరరావు సమాచారం మేరకు అక్కడికి చేరుకొని వార్త వివ రాలు సేకరించి ఫోటోలు చిత్రీకరిస్తుండగా ఇసుక మాఫియా వైసీపీ దండగలు విలేకరిపై దాడి చేసి హత్యా ప్రయ త్నానికి పాల్పడడం అత్యంత దుర్మార్గమని, దాడికి పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ చట్ట విరుద్ధంగా జర్నలి స్టులపై చేస్తున్న దాడులు, హత్యాయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన ర్యాలీ స్థానిక శివయ్య స్తూపం సెంటర్ నుండి నినాదాల తో వినుకొండ తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరు కొని ఆందోళన చేపట్టారు. వినుకొండ తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర ˇమంలో జర్నలిస్టులు యార్లగడ్డ ఆజాద్, లగడపాటి వెంకట్రావు, పెమ్మసాని సోమశేఖర్, గౌస్ మొహిద్దిన్, మారెళ్ళ మల్లికార్జునరావు, నారిసెట్టి మహేష్, అన్న మల్లికార్జునరావు, ముత్యాలపాటి రాంబాబు, అజయ్, మహేష్, పెద్ది శెట్టి దుర్గా, శ్రీనివాసరావు,బాలు, టి శ్రీను, వై రామ్మోహన్రావు యూనియన్ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.





ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలో జరిగిన ల వాలంటీర్లకు అభినందన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి - వాలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యాలు

- నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు













# పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్:

పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ బి.ఎస్.గిరికుమార్‌ను నేషనల్ హ్యూమన్‌రైట్స్ సభ్యులు కలిసారు. ఈ సందర్భంగా వారు కమీషనర్ గిరి కుమార్‌ను దుసాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యలు త్వరిత గతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన వారిలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ల ఆదాం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వై.యోబు తదితరులున్నారు.



# ఆకలితో ఏ ఒక్క పేదవాడు ఉండకూడదు : మల్లెల రాజేష్ నాయుడు

చిలకలూరిపేట మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ నిత్యం వందలాది మంది పేదల ఆకలి తీరుస్తోంది. మన ఊరు.. మన రాజేష్... విజయీభవా... అంటూ చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజానీకం నినదిస్తోంది. గురువారం భోజనం కాంటీన్ వద్ద 28వ వార్డు వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ పఠాన్ సుభాని ఖాన్, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, షేక్ కరీముల్లా, షుకురు, షేక్ అమానుల్లా బేరింగ్ జానీ, వెల్డింగ్ వలి, రాజశేఖర్ పలువురు పాల్గొని సేవలందించారు.



## 16వ తేదీ బంద్ ను జయప్రదం చేయాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

ఈ నెల 16 న జరిగే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని నియోజకవర్గ సిపిఐ ఇన్చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఏఐటియుసి అధ్యక్షులు పేలూరి రామారావు, సిపిఐ నాయకులు బొంతా భగత్ సింగ్, వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేసే సివిల్ సప్లై యూనియన్ నాయకులు, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఆర్టీసీ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు, గడియార స్తంభం సెంటర్లో ఉన్న ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు, మార్కెట్లోని మైదానంలో ఉన్న టైలర్స్ అసోసియేషన్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆమె భారత్ బంద్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆమె మరి కొందరిని కలిసి ఫిబ్రవరి 16వ తేదీ సాయంత్రం జరగనున్న ప్రజా ప్రదర్శనలో ప్రతి ఒక్క కార్మికులు, శ్రామికులు , రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరి కర పత్రాలను పంపిణీ చేశారు.

## మాజీ సర్పంచ్ నీలం చెన్నమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బ్రహ్మారెడ్డి



రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన జెట్టిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నీలం చెన్నమ్మ చిత్రపటానికి పూలు మానేసి నివాళులర్పించారు, అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు, పార్టీ చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొన్నారు, రెండు నెలల జరగనున్న ఎలక్షన్లలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలన్నారు, ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి నీలం మల్లయ్య, బోడపాటి రామకృష్ణ, గొట్టం శ్రీనివాస్ రెడ్డి, చపారపు అభిరెడ్డి మున్న ప్రభు రాజు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ కృష్ణదేవరాయలు సేవలు అభినందనీయం నాగ బ్రహ్మం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పురుషోత్తమ పట్నం నుండి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుని మర్యాదపూర్వకంగాకలసి సంఘీభావం తెలిపిన ,నాగా బ్రహ్మం, మిత్ర బృందం. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని చిలకలూరిపేట కాపు సంఘం నాయకులు నాగబ్రహ్మం ఆధ్వర్యంలో బుధవారం ఎంపీ కృష్ణదేవరాయలను కలిసి ఎంపీ సేవలను కొనియాడిన నాగబ్రహ్మం ఐదు సంవత్సరాలు నరసరావుపేట ఎంపీగా గెలిచి ఏడు నియోజకవర్గాల ప్రజల ప్రశంసలు పొందారని అన్నారు, ఎంపీగా ఢిల్లీ పార్లమెంట్ లోను ప్రశంసలు పొంది పలు అవార్డులు పొందారని తెలిపారు, చిలకలూరిపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారం ఢిల్లీ పార్లమెంటులోనూ ప్రసంగించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం మిత్రబృందం తోట సత్యనారాయణ, బైరా వాసు, పావులూరి శ్రీకాంత్, ఎస్.కె సుభాని పాల్గొన్నారు.

# చలో విజయవాడ ఉద్యమానికి సిద్ధం కండి: ఏపీజేఏసి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 27వ తేదీ జేఏసీ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి సిద్ధం కావాలని చిలకలూరిపేట జే ఏ సీ చైర్మన్ హనుమంతు నాయక్ ,రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయం లో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 12వ పి.ఆర్.సి. గత ఏడాది జులై నుంచి అమలు కావలసి ఉందని, తక్షణం మార్కెట్ ధరలకు అను గుణంగా 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఉద్యోగులకు చెల్లించవలసిన జీవిత బీమా భవిష్య నిధి, ఆర్థిక సెలవులు,కరువుభత్యం బకాయిలు వెరసి 25000 కోట్లు చెల్లించే విధంగా ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జీవో నెంబర్ 57 అమలు చేసి 2003 నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన వారికి అందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 2024 డీఎస్సీలో అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలకు పబ్లిక్ సెక్టర్ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు పెన్షన్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో మరియు కస్తూరిబా పాఠశాల లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైమ్ స్కేల్ వర్తింప జేయలని డిమాండ్ చేశారు. 70 సంవత్సరములు నిండిన పెన్షనర్ కు అదనపు పెన్షన్ 15 శాతానికి పెంచి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దారు శ్రీ జే నరసింహం కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాలూక యన్ జీ వో సంఘ ప్రధాన కార్యదర్శి పి రాఘవేంద్ర రావు. యన్ జీ వో నాయకులు రాజబాబు. కే.తిరుపతయ్య. జీ.వెంకటేశ్వ ర్లు.ఏ.సువర్ణలత.జ్యోతీ. మానస,ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య. పట్టణ నాయకులు ఐ ఆంకమ్మరావు. పి.సాగర్ బాబు అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనికుంట లో సచివాలయం,ఆర్ బి కే నూతన భవనాల ప్రారంభోత్సవం

ఈపూరు, మేజర్‌న్యూస్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని తమ ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకే గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లను తీసుకు రావడం జరిగిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వనికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనము, రైతు భరోసా కేంద్రం, ఆరో ప్లాంట్ ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, అర్హులైన వారందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి చేకూరడం జరిగిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు , అభివృద్ధి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్హులైన వారందరికీ ఆర్థికంగా ఉండటానికి సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందని , ప్రజల వద్దకు పాలన అందించడం కోసం ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో జరిగిన అభివృద్ధికి నేడు జరుగుతున్న అభివృద్ధికి పోల్చి చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో పార్టీలకతీతంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా నూతనంగా మంజూరైన ఫంక్షన్లను వృద్ధులకు అందజేశారు. కార్యక్రమంలో కొచ్చర్ల గ్రామ సర్పంచ్ కోపేల దేవరాజ్, సర్పంచ్ ఉయ్యాల వెంకటమ్మ, వైసిపి నాయకులు మోపూరు నర్సారెడ్డి, ఉయ్యాల సాంబయ్య, జెడ్పిటిసి నెంబర్ తుర్లపాటి చౌదయ్య, వైఎస్ఆర్సిపి మండల పార్టీ కోఆర్డినేటర్ , శాఖమూరి బుచ్చయ్య, గోనుగుంట్ల వెంకట హనుమయ్య, ఈపూరు సొసైటీ అధ్యక్షులు బొల్లా రాధాకృష్ణ, యువ నాయకులు కొండమీద తులసి తదితరులు పాల్గొన్నారు.

## రాష్టానికి పట్టిన పీడ పోవాలి, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్ న్యూస్

రాష్ట్రానికి పట్టిన పీడ పోవాలి, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నదే ఇప్పుడు అందరి అభిమతం అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్రఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. గడిచిన 5 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని వైకాపా ఒక పీడలా వేధిస్తోందన్నారు ఆయన. అందుకే మరో రెండు నెలల్లో రానున్న ఎన్నికలతో ఆ బాధశాశ్వతంగా తొలగి ప్రజలంతా గతంలోలా స్వేచ్ఛా జీవితం గడపాలని, సుఖశాంతులతో ఉండాలని నిత్యం భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. చిలకలూరిపేట ఫైర్ స్టేషన్ సమీపంలోని షిర్డీ సాయి- పర్తిసాయి ఆధ్యాత్మిక ధ్యాన మందిరం 15వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి, మహారుద్ర, సుదర్శన హోమంలో పాల్గొన్నారు. అర్చకులు వేదాశీర్వచనం అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గేదె మృతి

ఈపూరు, మేజర్‌న్యూస్



విద్యుత్ షాక్కు గురై గేదె మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన సన్నెబోయిన వెంకటసుబ్బయ్య పాడి గేదె మేత కోసం చెరువు వైపు పొలాల కు తోలుకు వెళ్లారు. చెరువు కట్టపై ఏర్పాటు చేసిన విద్యుత్తు మోటార్ల తీగల కు తగిలిన గేద విద్యుత్ షాక్ తగిలి గేద మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు.

## ఘనంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలు



వినుకొండ, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పల్నాడు జిల్లా వినుకొండలో జిల్లా ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సేవాలాల్ చిత్రపటానికిపూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్టీ సెల్ పల్నాడు జిల్లా అధ్యక్షులు వి. కోట నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజు గత మూడు వందల సంవత్సరాల క్రితం బంజారాల జీవితాల్లో మంచి మార్పు కోసం దేశం మొత్తం తిరిగి అన్ని తండాలలో మంచి విషయాలు చెప్పి చైతన్యం చేయడం జరిగింది. వారు చేసిన కృషి వల్ల బంజారాలు నేడు మంచి స్థితిలో ఉన్నారని, వారిచ్చిన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని రాబోయే కాలంలో బంజారాలు మంచి హోదాల్లో జీవితాల్లో రావాలని పేదల గా ఉన్న వాళ్ళని ఆదుకోవాలని ఆయన ప్రసంగంలో తెలియజేశారు, గిరిజన హక్కులకై ప్రభుత్వాలపై పోరాడాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేరా జోత్ హనుమాన్ నాయక్, భూక్య హనుమా నాయక్, అశోక్ నాయక్, కొప్పు కొండ తండా సర్పంచ్ మంత్రు నాయక్, బాలు నాయక్, ఏడు కొండలు నాయక్, ఈశ్వర్ నాయక్, ప్రసాద్ నాయక్, ఏడుకొండల నాయక్ టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, ఆళ్ల మన్నయ్య, ఎలిసెట్టి రంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గిలో టిడిపి కార్యకర్తలపై దాడి







దుర్గి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోలగట్ల సమీపంలో పాత కక్షల నేపథ్యంలో జంగమహేశ్వర పాడుకి చెందిన ముగ్గురు టిడిపి కార్యకర్తలపై వైకాపా కార్యకర్తలు దాడి చేశారు. ఈ సంఘటనలో గాజుల అంజి,పాశం రాజులకు తీవ్ర గాయాలు కాగా గుమ్మ శ్రీనుకు ఓ మాస్తురా గాయాలయ్యాయి.కరంపూడి సీఐ చిన్న మల్లయ్య వివరాల ప్రకారం జంగమేశ్వర పాడు కి చెందిన గాజుల అంజి, పాశం రాజు,గుమ్మ శ్రీనులు ఉదయం కారంపుడిలో బంధువుల మొక్కు బడి కోసం వెళ్లి తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహ నాలపై దుర్గి నుంచి ఉప్పలపాడు, మించాల పాడు వెళ్తుండగా టాటా మ్యాక్సీతో పదిమంది వైసిపి కార్య కర్తలు కాపు కాసి దాడి చేసినట్లు బాధితులు పేర్కొ న్నారు. గుమ్మ శ్రీనుకు తలకు ఓ మోస్తరు గాయాలు కాగా దుర్గి వైద్యశాలకు తరలించారు గాజుల అంజి పాశం రాజులకు చేతులకు, కాళ్ళకి తీవ్ర గాయాలు కావటంతో మాచర్ల తరలించారు అక్కడి నుంచి వారి ఇరువురిని అంబులెన్స్‌లో నర్సాపేటకు రిఫర్ చేసినట్లు సిఐ చిన్నమయ్య తెలిపారు సీఐ వెంట ఎస్సై కోటయ్య సిబ్బంది ఉన్నారు.

# రాక్షసుల్లా పిన్నెల్లి సోదరులు:గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్

మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి సోదరులు రాక్షసుడు లాగా వ్యవహరిస్తున్నారని గురజాల మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం పాటిమీద జంగమేశ్వ రపురం గ్రామంలో వైసీపీకి చెందిన దుండగులు తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు కార్యకర్తలపై దాడి చేసి నరకటం అమానుషం అన్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందన్నారు.పిన్నెల్లి సోద రులు రాక్షసుల్లాగా తయారైపోయారన్నారు.మీకు ఘోరి కట్టదానికి మాచర్ల నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు . ఇప్పటికే నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి చెందిన బీసీ నాయకులు 7 గురిని చంపారని ఆరోపించారు.గతంలో అదే గ్రామంలో కంచర్ల జల్లయ్య యాదవ్ ని చంపారు. ఐదుగురి కాళ్లు నరికారు. ఇళ్లు తగులబెట్టారన్నారు. పొలాలు వేసుకోకుండా బయట నివసిస్తున్నారన్నారు. మళ్లీ ఇప్పుడు నలుగురిని కాళ్లు నరికారన్నారు. వారిలో కొంతమంది చావు బతుకుల్లో ఉన్నారు. ఇది ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో పిన్నెల్లి సోదరులను భూస్థాపితం చెయ్యాలని ప్రజలను కోరారు.

# భేటీ బచావో, భేటీ పడాలోపై అవగాహన ర్యాలీ






పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

భేటీ బచావో, బేటి పదావో కార్యక్రమంపై అవగా హన ర్యాలీని అంగన్వాడి కార్యకర్తలు గురువారం ఉదయం నిర్వహించారు. పిడుగురాళ్ల పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోగల అంగన్వాడీ కార్య కర్తలు చేపట్టిన బేటీ పదావో బేటి బచావో అవగా హన ర్యాలీని పిడుగురాళ్ల మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మూడేల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టీ జీవీ.కృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన ఆడవాళ్లకు సముచిత స్థానం ఉండాలన్నారు. నేడు మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు. ఆడపిల్లలను చదివించటం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. అలాగే ప్రభుత్వాలు కూడా ఆడపిల్లల సంర క్షణ అనేక చట్టాలను, కార్యక్రమాలను తీసుకోవచ్చా యన్నారు. అంగన్వాడీల పరిధిలో ఆడపిల్లల సంరక్షణ, అభివృద్ధి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో మేలు చేస్తుంది అన్నారు. ర్యాలీలో అంగన్వాడి కార్యకర్తలు ఆడపిల్లలను బ్రతక నిద్దాం, ఆడపిల్లలను చదివిద్దాం అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాల యంలో సిడిపిఓ శ్రీవల్లి అధ్యక్షతన భేటీ బచావో, బేటి పదావోపై సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం అంగన్వాడీ కేంద్రాల పరిధిలో బేటి పదావో, బేటిబచావో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. దీనిలో భాగంగా గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీల అధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే సమాజంలో ఆడపిల్లల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు వారి కేంద్రం పరిధిలో ఆడపిల్లల సంరక్షణ, అభివృద్ధిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు టీ. ప్రసన్న కుమారి, నాగమణి, వెంకట లక్ష్మీ, అంజలి కోటేశ్వరి, అన్నపూర్ణ లతో పాటు అంగాన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరమేశ్వరరావు పై దాడిని ఖండించిన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్

పెదకూరపాడు మేజర్ న్యూస్:

అమరావతి మండల ఈనాడు విలేఖరి తేలప్రోలు పరమేశ్వరరావు మల్లాదిలోని ఇసుకరీచ్‌లో ఇసుకాసు రులు చేసిన దాడిని పెదకూరపాడు మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తీవ్రంగా ఖండించింది.. ఈ మేరకు గురువారం తాసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావుకు వినతిపత్రం అందించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ వైకాపాలనలో జర్నలిస్టుల పై దాడులు పెరిగాయ న్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను ప్రజలు ముందుకు తీసుకువచ్చేందుకు కవరేజ్‌కి వెళ్ళిన జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించిన అల్లరి ముఖలను వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు ఇలాంటి దాడులు



పునరావృతం కాకుండా జర్న లిస్టుల రక్షణ కోసం చట్ట సభల్లో ప్రత్యేక చట్టం తీసు కురావాలని వారు కోరారు వినతిపత్రం అందించిన వారి లో పెదకూరపాడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు దాసరి విజయ్ బెన్ని బాబు, మునుగోటి శ్రీనివాసరావు, భూపతి హనుమయ్య, పరగటి రాజు, చెన్నంశెట్టి బాజీ, బొంత కోటేశ్వరరావులు ఉన్నారు.

# పార్టీ నాయకుని ఇంట వివాహ వేడుకల్లో యువనేత డాక్టర్ కోడెల శివరాం



సత్తెనపల్లి మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ దర్యావలి ఇంట వివాహ వేడుకల్లో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియో జకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం పాల్గొ న్నారు. పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, అగ్ర హారం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు షేక్ దర్యావలీ కుమార్తె షేక్ మహాబ్, షేక్ మస్తాన్వలీల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ నూతన వధూవరులను ఆశీర్వదించి భవిష్యత్తులో అన్యోన్యంగా జీవించాలని దీవించారు. తమ ఇంట జరిగిన వివాహ కార్యక్రమానికి తమ అభిమాన నాయకుని కుమారుడు రాకపట్ల ముస్లిం మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

# మెరికపూడి దర్గాలో యువనేత డాక్టర్ కోడెల శివరాం ప్రత్యేక ప్రార్ధనలు



సత్తెనపల్లి మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ మెరికపూడి లోని ప్రముఖ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఫిరంగిపురం మండలం మెరికపూడి మస్తాన్ వలి దర్గా నందు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆశిస్తూ యువనేత డాక్టర్ కోడెల శివరామ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. అనంతరం దర్గాకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని యువనేత డాక్టర్ శివరాం ప్రారంభించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మనస్పూర్తిగా కోరినట్లు శివరాం తెలిపారు. కార్యక్రమం లో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

# నేడే అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో రథసప్తమి వేడుకలు



పెదకూరపాడు మేజర్‌న్యూస్

మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో ఈనెల 16వ తేదీన రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆశ్ర మం కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ రామకృష్ణ గురు వారం ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వేద పండితులు పరుచూరి శ్రీనివాస్ ఆచారి పాల్గొని ఉదయం గణపతి పూజతో ప్రారంభించి అయోధ్య స్వామికి దత్తాత్రేయ స్వామి షిరిడి సాయి స్వామికి పంచామృత అభిషేకాలు భక్తులచే ప్రత్యేక పూజలు అష్టోత్తర స్తోత్రములు సిద్ధ మంగళ 108 సార్లు పారాయణం అనంతరం సూర్య భగవాన్ కి పూజా కార్యక్రమం పల్లకి సేవ స్వామివారికి హారతి కార్యక్రమం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు తో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు.

# బీసీల ఎదుగుదలను దెబ్బ కొట్టిన సీఎం జగన్



దాచేపల్లి, మేజర్‌న్యూస్ :
రాజకీయంగా బీసీలు ఎదుగుదలను తట్టుకోలేని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 25 తగ్గించారని టిడిపి జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుంటుపల్లి నాగేశ్వరరావు అన్నారు. రాజకీయ రిజర్వేషన్లకు సంబంధించి జగన్మోహన్ రెడ్డి న్యాయస్థానం చెప్పిందన్న జ్ఞాపకంతో 34 శాతంగా ఉన్న రిజర్వేషన్ను 25 శాతం తగ్గించి బీసీల రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్నారని గుంటుపల్లి ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో బీసీలను సంఘటితం చేసి వైసీపీని ఓడిస్తామన్నారు. గురువారం విజయనగరం లో జరిగిన బహిరంగ సభలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జగన్మోహన్ రెడ్డి తగ్గించిన స్థానిక సంస్థల రిజర్వేషన్ తిరిగి 34 శాతం పెంచుతామని ప్రకటించినందుకు రెండు కోట్ల మంది ప్రజానీకం బీసీ ప్రజానీకం తరపున ఆయనకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన పథకాలు అన్నిటిని పునర్దిస్తానని చెప్పడం బీసీలకు వరం లాంటిదన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు

**అధికారంలోకి వచ్చిన వెంటనే**
**24 నుంచి 30 శాతానికి పెంచుతాం**
**బీసీల ఎదుగుదలకు దెబ్బకొట్టిన**
**వారిని ఓడించి తీరుతాం**
**నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన గుంటుపల్లి**

కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి టైంలో నాయి బ్రాహ్మణ సహకార సంఘాలకు సంబంధించి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ నిధులు ఇవ్వకుండా చేశారన్నారు. తిరిగి నాయి బ్రాహ్మణ సహకార సంఘాల కార్పొరేషన్ ని పునర్దించి 200 కోట్ల రూపాయల నిధులను కేటాయించి ఆగిపోయిన సహకార సంఘాలు అన్నిటికి కూడా తిరిగి సభ్యుడికి రెండు లక్షల సబ్సిడీ రెండు లక్షల 200 వృత్తిపరంగా, వ్యాపార పరంగా, ఎదగటానికి స్వయం ఉపాధిల రూపకల్పన చేయాల్సిందిగా లోకేష్ కోరుతున్నామన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో నేను చైర్మన్ గా ఉండగా ఏడు నాదస్వరం డోలు పాఠశాల ని జీవో నెంబర్ 44 ద్వారా శాంక్షన్ చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏడు సంగీత పాఠశాలలో రద్దు చేయడం జరిగిందని,వాటిని కూడా పునర్దించాలన్నారు. తరతరాలుగా చేతివృత్తుదాలనైన నాయి బ్రాహ్మణుల్ని జగన్ మోహన్ రెడ్డి ఒక కలం పోటుతో స్ట్రీట్ వండర్స్ గా మార్చి నాయి బ్రాహ్మణుల్ని అవమానపరిచాడన్నారు. తిరిగి సీటు వండర్స్ నుంచి చేతివృత్తిదారులుగా మార్చవలసిందిగా గుంటుపల్లి నాగేశ్వరావు కోరారు. దేవాలయాల్లో పనిచేస్తున్న దేవాలయాల్లో తలనీలాలు చేస్తున్న నాయి బ్రాహ్మణులని అప్పన్నపల్లి లాంటి దేవాలయ కొన్ని దేవాలయాల్లో జీవో నెంబర్ 110 ప్రకారం ఆదాయం లేదని తొలగించారన్నారు. వారందరినీ తిరిగి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయమై నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని గుంటుపల్లి నాగేశ్వరావు తెలిపారు.

## వైకాపా ప్రభుత్వంలో బీసీలకు రక్షణ కరువు: బ్రహ్మారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:
వైకాపా ప్రభుత్వంలో బీసీలకు రక్షణ కరువైందని మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. దుర్గి మండలం జంగమేశ్వరపుర ములో జరిగిన గొడవలో గాయపడి చికిత్స నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గుమ్మా శీను, గాజుల అంజయ్య, పాశం రాజులను జూలకంటి బ్రహ్మారెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా మీడియా తో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వైకాపా హత్యా రాజకీయాలను ప్రోత్స హిస్తున్నదని, వైకాపా ప్రభుత్వంలో బీసీలపై దాడులు ఎక్కువయ్యా యని అన్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన పుట్టినరోజు వేడుకలు మాచర్ల పట్టణంలో ఘనంగా జరుపుకుంటూ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నాడని ఆరోపించారు.నరసరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్ తన సామాజిక వర్గంపై దాడి జరుగుతుంటే ప్రజలకు ఏమి సందేశాన్ని ఇస్తున్నాడు అని ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాలకు వైసీపీ ప్రభుత్వంలో రక్షణ కరువైందని అన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పోలీసుల అండదండలతోటి నియోజకవర్గంలో శాంతి భద్రతలను తన చేతిలో ఉంచుకొని అరాచక శక్తులతో హత్య రాజకీయాలకు ప్రోత్సహిస్తు న్నారని విమర్శించారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హత్య రాజకీయాలు చేయటం కాదు ప్రజాక్షేత్రంలోకి రా తేల్చుకుందాం అని సవాలు విసిరారు. ఈ కేసును నీరు కార్చే విధంగా పోలీసులు బాధితుడు వద్దనుండి వాంగ్మూలం తీసుకున్న పేపర్ మీద మాత్రమే కాకుండా ఖాళీ పేపర్ల మీద వేలిముద్రలను తీసుకోవడం అనుమానాలకు తావిస్తోందనీ అన్నారు.

## వాసవి సేవాదళ్ ప్రధానకార్యదర్శిగా గొళ్ళ కిరణ్



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్
జిల్లా ఆర్యవైశ్య సంఘం వాసవి సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా గోళ్ళ కిరణ్ కుమార్ నియమితులైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పల్నాడు జిల్లా వాసవి సేవాదళ్ కార్యవర్గ నియామకం సందర్భంగా కార్యవర్గ ప్రధాన కార్యదర్శిగా గోళ్ళ కిరణ్, కార్యవర్గ సభ్యులుగా పల్చూరి ధనుంజయ, నీరుమళ్ళ సత్యనారాయణ ఎన్నికయ్యారు. వీరికి అభినందనల. పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కనిగిరి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

## వనికుంటలో సచివాలయం, ఆర్‌బికే నూతన భవనాలు ప్రారంభోత్సవం





ఈపూరు మేజర్‌న్యూస్
ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలోని తమ ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకే గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లను తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వనికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనము, రైతు భరోసా కేంద్రం, ఆర్వోప్లాంట్ ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సార ధ్యంలోని ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, అర్హులైన వారందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి చేకూరడం జరి గిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమంతో



పాటు, అభివృద్ధి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలియ జేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్హులైన వారందరికీ ఆర్థికంగా ఉండటానికి సంక్షేమ పథకా లను తీసుకురావడం జరిగిందని, ప్రజల వద్దకు పాలన అందించడం కోసం ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిన ఘనత తమ ప్రభుత్వా నిదేనన్నారు. గతంలో జరిగిన అభివృద్ధికి నేడు జరు గుతున్న అభివృద్ధికి పోల్చి చూసుకోవాలని గ్రామ స్తులకు సూచించారు. గ్రామంలో పార్టీలకతీతంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా నూతనంగా మంజూరైన ఫంక్షన్లను వృద్ధులకు అందజేశారు. కార్యక్రమంలో కొచ్చర్ల గ్రామ సర్పంచ్ కోపేల దేవరాజ్, సర్పంచ్ ఉయ్యాల వెంకటమ్మ, వైసిపి నాయకులు మోపూరు నర్సారెడ్డి, ఉయ్యాల సాంబయ్య, జెడ్పిటిసి నెంబర్ తుర్లపాటి చౌదయ్య, వైఎస్ఆర్సిపి మండల పార్టీ కోఆర్డినేటర్, శాఖమూరి బుచ్చయ్య, గోనుగుంట్ల వెంకట హనుమయ్య, ఈపూరు సొసైటీ అధ్యక్షులు బొల్లా రాధాకృష్ణ, యువ నాయకులు కొండమీద తులసి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బరి తెగించిన వైకాపా ఇసుక దొంగలు: ప్రత్తిపాటి

చిలకలూరిపేట మేజర్‌న్యూస్
రాష్ట్రంలో వైకాపా ఇసుకదొంగలు రోజురోజుకీ మరీ బరితెగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఇసుక అక్రమాలు నిజం, అడ్డగోలు తవ్వకాలు వాస్తవం అని స్వయంగా కేంద్రప్రభుత్వమే హైకోర్టుకు తెలిపిందంటే ఇక్కడ పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చున్నారు ఆయన. వేలకోట్ల రూపాయ ఇసుక సంపదను దోచేస్తున్నా ఇన్నాళ్లు ఎక్కడా తప్పే జరగలేదు అన్నట్లు మాట్లాడుతున్న జగన్ ప్రభుత్వ పెద్దలు, వైకాపా ప్రతిప్రతినిధులు, నాయకులకు ఈ పరిణామాలు చెంపపెట్టు అన్నారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. కళ్లు, చెవులు మూసుకుంటున్న కలెక్టర్లు, అధికార పార్టీ సేవలో, లంచాల మత్తులో జోగుతున్న మైనింగ్ అధికారులు, దొంగలకే కొమ్ముకాస్తున్న పోలీసులు కలిపి ఈ సమస్యను మరింత జఠిలం



చేస్తున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. తాడేపల్లి ప్యాలెస్ అండ చూసుకుని... ప్రశ్నించిన వారిని కొట్టడానికి, చంపడానికి కూడా ఈ మాఫియా వెనకాడటం లేద న్నారు. విలేకర్లను పట్టి బంధించి, హత్యాయత్నాలు చేస్తూ భయోత్పాలతో తమవైపు ఎవరూ రాకుండా చూసుకోవాలనుకుంటున్నారని, ఇది చాలా ప్రమాద కర పరిణామం అన్నారు ప్రత్తిపాటి. అడిగేవారు, అడ్డుకునే వారు లేరని కృష్ణానదీ గర్భాన్ని మొత్తం భారీ యంత్రాలతో తవ్వేస్తూ తీరని నష్టం చేస్తున్నారని, దీనివల్ల వచ్చే ఉపద్రవాలకు ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు ప్రత్తిపాటి. రోజుకు 2వేలకు పైగా లారీలతో ఇక్కడి నుంచి ఇసుక బయట రాష్ట్రాలకు తరలిపోతోందని, 600 నుంచి 700 కోట్ల రూపా యల వరకు నెలకు ఇసుక అక్రమాలు చోటుచేసు కుంటున్నాయని చాలా కాలం క్రితమే తమ పార్టీ వెలుగులోకి తీసుకుని వచ్చిందని ఆయన ఈ సంద ర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇసుక దీక్షల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ఇసుకరీచ్‌ల సందర్శన లు చేపడితే పోలీస్ పవర్‌తో అడ్డుకున్న జగన్ ప్రభుత్వం తమ దోపిడీ పర్వాన్ని మాత్రం యథేచ్ఛగా కొనసాగిస్తోందన్నారు.